# సరోజినీ నాయుడు వనిత ఫార్మసీలో వరల్డ్ ఫార్మసిస్ట్ డే వేడుకలు




అక్షర వేదం/తార్నాక: సరోజినీ నాయుడు వనిత ఫార్మసి మహా విద్యాలయంలో వరల్డ్ ఫార్మసిస్ట్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖతో కలిసి తార్నాకలోని సరోజిని నాయుడు ఫార్మసి మహా విద్యాలయంలో జరిగిన సమావేశానికి గోపాల కృష్ణమూర్తి, చైర్మన్ బి ప్రభాశంకర్, జనరల్ సెక్రటరీ కె రాంప్రసాద్ రెడ్డి, ఆర్ అగర్వాల్, జె రాజమౌళి హాజరై ఫార్మసిటికల్స్ ఎదుర్కొంటున్న సవాళ్లు అవకాశాల గురించి వివరించారు. ప్రపంచ ఔషధ పరిశ్రమకు భారతదేశం యొక్క గణనీయమైన సహకారాన్ని హైలెట్ చేశారు. వారు మాట్లాడుతూ యు ఎస్ ఎఫ్ డి ఏ ఆమోదించిన అత్యధిక ఔషధ పరిశ్రమలు భారత్ లో కలిగి ఉన్నాయని ఈ రంగంలో ప్రపంచ అవసరాల్లో 50% దేశం సేవలందిస్తుందని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చడంలో కమ్యూనిటీ ఫార్మసిస్ట్ కీలకపాత్ర పోషిస్తుందని యువ ఫార్మసిస్టులు కూడా టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం ఫార్మసీ హెల్త్ కేర్ లో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ఫార్మసిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనిత ఫార్మసీ మహా విద్యాలయం తో పాటు ఇతర ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, ఫ్యాకల్టీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

## ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవం

లాలాపేట: తార్నాకలోని సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహావిద్యాలయంలో ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఇండియన్ ఫార్మాస్యూటికల్స్ అసోసియేషన్(ఐపిఏ). తెలంగాణ రాష్ట్ర శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఐపీఏ తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రసిడెంట్ డాక్టర్ బి. ప్రభాశంకర్, జనరల్ సెక్రటరీ రామ్‌ప్రసాద్ రెడ్డి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు ఫార్మాస్యూటికల్ ఫీల్డ్ ఎదుర్కొంటున్న సవాళ్లు, అవకాశాలపై చర్చించారు. కార్యక్రమంలో బల్క్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ జాతీయ ప్రసిడెంట్ ఆర్. అగర్వాల్, ఇండస్ డ్రగ్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తెలంగాణ ప్రసిడెంట్ రాజమౌళి పాల్గొన్నారు.

సాక్షి

ABN
ఆంధ్రజ్యోతి

# ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం

**తార్నాక, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి):** ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తార్నాకలోని సరోజినీ నాయుడు ఫార్మసీ మహా విద్యాలయ యాజమాన్యం బుధవారం ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలను కళాశాల ఆవరణలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఐపీసీఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ సి. గోపాలకృష్ణమూర్తి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ఫార్మసిస్ట్‌ల పాత్రపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల విద్యార్థులతో కలిసి తార్నాక పరిసర ప్రాంతాల్లో ర్యాలీని నిర్వహించారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న డాక్టర్ గోపాలకృష్ణమూర్తి

కార్యక్రమంలో సరోజినీ నాయుడు ఫార్మసీ మహా విద్యాలయ చైర్మన్ డాక్టర్ బి. ప్రభాశంకర్, జనరల్ సెక్రటరీ కె. రాంప్రసాద్‌రెడ్డి, ఆర్వాల్, జె. రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

...హా, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్

ఈనాడు
epaper.eenadu.net

| | |
|---|---|
| 24 | 11 |
| 024 | 4 |
| 024 | 0 |
| 024 | 1 |
| 024 | 0 |
| 024 | 0 |
| 024 | 0 |
| 024 | 0 |
| 24 | 0 |
| 24 | 0 |
| 24 | 0 |
| 24 | 3 |
| 24 | 0 |
| 24 | 10 |
| 24 | 5 |
| 24 | 10 |
| 24 | 11 |
| 24 | 10 |
| | 121 |

# ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవం



జ్యోతి వెలిగిస్తున్న అతిథులు

లాలాపేట, న్యూస్‌టుడే: తార్నాకలోని సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహావిద్యాలయంలో ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవం ఇండియన్ ఫార్మాస్యూటికల్స్ అసోసియేషన్(ఐపీఏ), తెలంగాణ రాష్ట్ర శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐపీఏ తెలంగాణ శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ బి.ప్రభాశంకర్, ప్రధాన కార్యదర్శి రామ్ ప్రసాద్‌రెడ్డి జ్యోతి వెలిగించి వేడుకలు ప్రారంభించారు. ఫార్మాస్యూటికల్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, అవకాశాలపై చర్చించారు.

RIAN VICE-PRINCIPAL PRINCIPAL

Date : 26/09/2024 EditionName : TELANGANA( SECUNDERABAD )
PageNo : 02